# Oxygen Stewardship programme held at AIIMS Bibinagar

## ఘనంగా ఆక్సిజన్ స్టీవార్డ్‌షిప్ ప్రోగ్రాం

బీబీనగర్, జనవరి 12
ప్రభాతవార్త



బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో తెలంగాణ ప్రభుత్వం, యుఎస్ఎఐడి, జెహెచ్‌పిఐఇజిఓ, ఆర్ఐఎస్ఇ అసోసియేషన్లతో కలిసి 38 జిల్లాల సెకండరీ, తృతీయ సంరక్షణ కేంద్రాల అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ ఆఫీసర్ల కోసం ఆక్సిజన్ స్టీవార్డ్‌షిప్ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేయగా, ఎయిమ్స్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆక్సిజన్‌తో రోగిని ఎలా నిర్వహించాలి, ఆక్సిజన్ ఆడిట్ గురించి ప్రదర్శన నిర్వహించారు. ఆన్‌లైన్ వర్క్‌షాపులో 168 మంది సుమారు 4 గంటల పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాటియా మాట్లాడుతూ తెలంగాణలో మెరుగైన ఆరోగ్య సంరక్షణను తీసుకురావడానికి, రాష్ట్రంలో మంచి ఆరోగ్య సూచికలను రూపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలను కలుపుకుని పోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యర్కమంలో నీరజ్ అగర్వాల్, డా॥వికాస్ జైన్, శ్యామ సుందర్, కిరణ్, సందీప్, మధుసూదన్, రాజేంద్ర ప్రసాద్, కల్యాణి, మైక్రో బయాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ఆర్.శ్యామల తదితరులున్నారు.

నల్గొండ వార్త
Thu, 13 January 2022
https://epaper.vaartha.com/c/65574006